ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -104 | పేజీలు - 08 | వెల - 03/- | శుక్రవారం 25 జూలై 2025

# రూ.70వేల కోట్ల పెట్టుబడులకు
# కేబినెట్ ఆమోదం

## నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం

- ఎపిలో పెట్టుబడుల వెల్లువ
- రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం
- ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్,
- డ్రోన్,ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టుబడులు
- క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ
- స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక
- పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం
- నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు
- వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి, **జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు



ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపింది మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు..మిగతాది 2లో...



# భారత్-బ్రిటన్ మధ్య
# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

2లో.

ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

# బెయిల్ పిటిషన్
# దాఖలు చేసిన మిథున్‌రెడ్డి

విజయవాడ: **జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-**
వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లాయర్లు ఏసీబీ కోర్టులో ఇవాళ (గురువారం జులై 24) బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో ఏ4గా ఉన్నారు మిథున్‌రెడ్డి. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఆయన ఉన్నారు.కాగా, లిక్కర్ స్కాం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లని వాయిదా వేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఏ31 ధనుంజయ రెడ్డి, ఏ32 కృష్ణ మోహన్‌రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్ప బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కు ఆదేశాలు జారీ చేశారు న్యాయమూర్తి.మిగతాది 2లో...



# భారత టెక్కీలను
# దూరం పెట్టండి

## అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
## గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

వాషింగ్టన్, **జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-**గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు.మిగతాది 2లో...



# మీ ఆశీర్వాదాలతో..
## మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో
## పాల్గొంటా : కేటీఆర్

తెలంగాణ భవన్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు



2లో.

# దేశానికి దిశ చూపేలా
# తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగీ సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కుటగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినలో బీసి కాదు...
- కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు



# కుప్పం లో
# రిపబ్లిక్ న్యూస్
# కథనం పై
# స్పందించిన
# అధికారులు

2లో.

# బంగాళాఖాతంలో
# అల్పపీడనం



2లో.

# దేశంలోనే అత్యుత్తమంగా
# జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

- మంగళగిరిలో టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4 వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో యంత్రి నారా లోకేశ్ సమీక్ష

అమరావతి, **జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-**దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు.
మిగతాది 2లో...



# 26 నుంచి సింగపూర్ లో
# సీఎం చంద్రబాబు పర్యటన

## బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యం

అమరావతి, **జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు.



# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

లండన్, **జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. (?

# దేశంలోనే అత్యుత్తమంగా జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజీజే) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సీఈవో గణేశ్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4 వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్ సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ) కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1,170మంది యువకులు హాజరుకాగా, 453 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

(మొదటి పేజి తరువాయి)

టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

# బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మిథున్‌రెడ్డి

(మొదటి పేజి తరువాయి)

తదుపరి విచారణ ఈ నెల(జులై) 29వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

మరోవైపు.. మద్యం ముడుపుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. శ్రావణి డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి నోటీసులు పంపించారు ఈడీ అధికారులు. చట్టం కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. ఈ నెల (జులై) 28వ తేదీ ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఆంధ్రా గోల్డ్ బ్రాండ్ పేరిట భారీగా మద్యం తయారీ చేసినట్లు గుర్తించారు.ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ నుంచి ఆంధ్రా గోల్డ్ బ్రాండ్ భారీగా కొనుగోళ్లు చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. ఇప్పటికే సిట్, ఈడీ అధికారులు మద్యం కేసుకు సంబంధించి పూర్తి సమాచారం సేకరించారు. ఇక వరుసగా దర్యాప్తు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే సిట్ ప్రిలిమినరీ చార్జిషీట్ వేయడంతో ఇక దర్యాప్తు ప్రారంభించాలని ఈడీ అధికారులు తుది నిర్ణయం తీసుకున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్టణం,**జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విఫా తుఫాన్ అవశేషం కావడంతో బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. 7.5కి.మీ వరకు అల్పపీడనం వ్యాపించింది. ఛత్తీస్‌ఘడ్ మీదుగా ద్రోణి, మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. వచ్చే రెండు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి గరిష్టంగా 60కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాలు కురిస్తాయి కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని హెచ్చరించారు. నీరు, కరెంటు- రెండూ కలిస్తే ప్రమాదం ఉంది. టీవీ, ఫ్రిజ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ప్లగ్‌ని తీసేయండి. లేదంటే విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు వరదలపై అవగాహన ఉండదు. అయితే ఇంట్లోకి వర్షపు నీరు వచ్చే అవకాశం ఉన్నట్లయితే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా మంచిది. ఆహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటిని నిల్వ చేసుకోవాలి.

## కుప్పం లో రిపబ్లిక్ న్యూస్ అంగన్వాడీ టీచర్ కథనం పై

# వెంటనే స్పందించిన అధికారులు






సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలో
సింగసముద్రం అంగన్వాడి టీచర్ అమృతవల్లి పసి పిల్లల పైన అమానుషానికి పాల్పడిన దుర్ఘటన

**కుప్పం జులై 23,రిపబ్లిక్ న్యూస్.** రామ కుప్పం మండలం సింగసముద్రం గ్రామపంచాయతీ సింగసముద్రం గ్రామంలోని స్థానిక అంగన్వాడి కేంద్రంలో అమానుషానికి పాల్పడిన అంగన్వాడి టీచర్ అమృతవల్లి పసి పిల్లలపైన తన క్రూరత్వాన్ని చాటుకుంటుంది. సింగసముద్రం గ్రామ నివాసైన కుమార్ %W/o% రేణుక వీరికి అఖిల 5 సం'రాలు పాపా ని అంగన్వాడి కేంద్రానికి పంపిస్తున్న తరుణంలో అమృతవల్లి ఆ పసిపాపని అన్నం వండే ప్రదేశంలో ఎవరూ లేరని తెలుసుకుని పసిపాపన అక్కడికి పిలిచి పాప పైన దుర్భసలాడి, కొట్టి తోసేస్తే పసిపాప వెళ్లి అప్పుడేఅన్నం వండి ఆ గంజినీరు ని పడిపోవడంతో ఎడమ ఎడమ చేయి పూర్తిగా కాలిపోవడం జరిగింది ఇంతటి కురవత్వానికి పాల్పడిన అంగన్వాడి టీచర్ అమృతవల్లి పైన స్థానిక అంగన్వాడి బాధితులు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారు, అమృతవల్లి పైన కఠినమైన చర్యలు తీసుకొని అంగన్వాడి కేంద్రాన్ని మరియు ఆ విద్యార్థులు విద్యా భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాం. ఈ విషయం పైన అధికారులు నిర్లక్ష్యం చేస్తే జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

**కుప్పం, జులై 24, రిపబ్లిక్ న్యూస్.**

బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కుమార్ గంగప్పమరియు అధికారులురామకుప్పం మండలం, సింగసముద్రం,గ్రామ పంచాయతీ అంగన్వాడీ సెంటర్ లో అఖిల 5 సం'రాలు పాపా ఎడమ చేయి హస్తం దగ్గర చర్మం పూర్తిగా కాలిపోవడం, అంగన్వాడీ టీచర్ నిర్లక్ష్యం పై రిపబ్లిక్ న్యూస్ రాసిన కథనం పై సంబంధిత అధికారులు స్పందిచారు. బాధిత అఖిల పాపను కుప్పం లోని ప్రియా నర్సింగ్ హోమ్ హాస్పిటల్ నందు డాక్టర్ కు చూపించడం జరిగింది, డాక్టర్ గారి సూచనల ప్రకారం 2 రోజులు అడ్మిట్ చేయాలనీ చెప్పారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆఫీసు నుండి PD సూచనల మేరకు CPDO(శాంతిపురం)కళ్యాణి మేడం, అంగన్వాడీ సూపెర్వైసోర్ ఆ. కవిత మరియు DCPU కౌన్సులర్ చిత్తూర్ ఉష, వీరు హాస్పటల్ దగ్గరకు చేరుకొని పాప తల్లిదండ్రులు తో మాట్లాడం జరిగింది,ఈ నే నేపథ్యంలో విషయం తెలుసుకున్న బహుజన సేన నాయకులు హాస్పిటల్ దగ్గరకు చేరుకుని పాప తల్లిదండ్రులతో మాట్లాడి పాపను పరామర్శించి, వచ్చిన అధికారులతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుని బాధిత పాపకు న్యాయం చేయాలనీ తెలియజేశారు, ఈ విషయంపై స్పందించిన CPDO కళ్యాణి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్, అయ్యామ్మమరియు బాధిత తల్లిదండ్రులతో మాట్లాడి జరిగిన విషయల పై పీడీ గారికి నివేదిక చేస్తాం అని తెలియజేశారు.

# రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు-, పట్టణాల్లో రెండు సెంట్లు- ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశంచేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందనిసీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, మంత్రుల పనితీరుపై కేబినెట్‌లో చర్చించారు.. గ్రీన్ హైడ్రోజెన్ డిక్లరేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. నవంబర్‌లో 8 క్వి.. బిట్ క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరించనున్నట్టు- కేబినెట్‌లో తెలియజేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. దేశంలోనే తొలిసారి అమరావతిలో ఇది ఆవిష్కరిస్తున్నట్టు- వెల్లడించారు.. ఇక, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో.. విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి.. అందుకు నేషనల్ క్వాంటం మిషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వివరాలను మంత్రి పార్థసారిథి మీడియాకు వెల్లడించారు.పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధిపొందాయి. ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా విధానాన్ని రూపొందించాం. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ- సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలికి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో సిఫి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు- చేయనుంది. మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

న్యూఢిల్లీ,**జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# మీ ఆశీర్వాదాలతో..మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొంటా : కేటీఆర్

హైదరాబాద్ **జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో ఆ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఆయన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తనకు పుట్టినరోజు శు భాకాంక్షలు చెప్పడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని చెప్పారు. తనను అభిమానించే వారి ప్రేమ ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని ఆయన తెలిపారు.

**కేటీఆర్‌ను దీవించిన కేసీఆర్**

కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య శైలిమ ,పుత్రుడు హిమాన్షుతో కలిసి ఆయన ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. తన తల్లిదండ్రులను కలిసిన ఆయన వారికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా తన కుమారుడిని ఆలింగనం చేసుకున్న కేసీఆర్ ఆయన్ను దీవించారు.మీరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి%ొ% కేటీఆర్‌కు సీఎం రేవంత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

'మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి%ొ%' అని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ బర్త్‌డే విషెష్ తెలిపారు. నిత్యం ప్రజా సేవలో నిమగమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. **కవిత శుభాకాంక్షలు**

%తన అన్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య కేటీఆర్‌కు%ొ% పుట్టిన రోజు శుభాకాంక్షలు%ొ%' అని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## 27 న జిల్లా యోగ సంఘం ఎన్నికలు



**కర్నూలు ప్రతినిధి**
**జూలై 24(రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల 27 వ తేదీన జిల్లా యోగ సంఘం ఎన్నికలనుకర్నూలు నగరంలోని కృష్ణ నగర్ లో ఉన్న జిల్లా యోగా సంఘం హాల్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు డి లక్ష్మీకాంత్ రెడ్డి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.జిల్లా యోగా సంఘం గుర్తింపు పొందిన అనుబంధ సంస్థల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.కొత్తగా ఎన్నికైన నూతన కమిటీ నాలుగు సంవత్సరాల పాటు కాలవ్యవధి ఉంటుందన్నారు.

## ఓర్వకల్లు మండల కేంద్రంలో చాముండేశ్వరి జయంతి





**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 24, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో చాముండేశ్వరి జయంతి సందర్భంగా గ్రామంలో బోనాలతో ముగ్గులు తీర్చుకోవడం జరిగింది, చాముండేశ్వరి దేవి జయంతి మహెూత్సవాలు ఆత్మీయంత వైభవంగా సాగాయి, గురువారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని చాముండేశ్వరి దేవి అమ్మవారికి మహిళలు సంప్రదాయంగా పద్ధతిలో కలశలఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు,మహిళలచే సహస్రనామ పారాయణ పూలమాలలో కుంకుమార్చన అభిషేకం పెద్ద సంఖ్యలో మహా నైవేద్యంతో తీసుకెళ్లి మహనీ మహా నీరాజనంఇందులో భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## "వేంపెంట, భానుముక్కల గ్రామాల బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, పాములపాడు మండల నాయకులతో కలిసి
## పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య







**పాములపాడు జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పాములపాడు మండలంలోని, భానుముక్కల, వేంపెంట గ్రామాల బాధితులకు మరియు నందికొట్కూరు హౌసింగ్ బోర్డ్ కాలనీ బాధితులకు మంజూరైన 46,761/- రూపాయల, 37,983/- రూపాయల, 31,500/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, పాములపాడు మండల నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కంభం.మోహన్ గౌడ్,వై.దానమయ్య లతో కలిసి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి ఒక సంజీవినిగా, ఒక వరం లా ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు వేంపెంట గ్రామ నాయకులు లక్ష్మీకాంత రెడ్డి, కంభం.మోహన్ గౌడ్, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య లు శాలువా కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సత్కరించడం జరిగింది.

## సంక్షేమశాఖ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై24 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను విద్యార్థినులు, విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తును స్వయం సాధికారత వైపు తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ వర్షాన్ని లెక్కచేయకుండా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను కళాశాల ప్రాంగణం ను సందర్శించారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు.

## మృతి చెందిన వేంపెంట గ్రామ బొల్లారం.వెంకటరత్నమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి,ఆమె కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున 5వేలు ఆర్థిక సహాయం అందించిన గ్రామ నాయకులు









**పాములపాడు జూలై 24 రిపబ్లిక్ న్యూస్:-**పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త బొల్లారం. వెంకటరత్నమ్మ(57) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని, మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ, సింగపూరు తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు సూచనల మేరకు తెలుగుదేశం నాయకులు ఆమె పార్తివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ నాయకులు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరపున 5000/-రూపాయలు ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్, టేకూరి.శ్రీనివాసులు, యువరాజు, భాస్కర్, సుబ్బారావు, రాజేష్, బోనపల్లె వినయ్, మొలక నాగరాజు, జనసేన శేషు, విశ్వనాథం, నాగరాజు, రత్నాకర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో 26, 27న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి.
### ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్




**ఎమ్మిగనూరు ౹ ప్రతినిధి జూలై 24 (రిపబ్లిక్ న్యూస్)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వెల్దుర్తి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలు వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ప్లీనరీ సమావేశాలు ఎమ్మిగనూరు పట్టణంలో జరుగుతున్నాయి. అధ్యయనం పోరాటం అనే నిదానంతో ఎస్ఎఫ్ఐ ఏర్పడి నేడు విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యార్థులకు తోడుగా తోడుగా ఉంటూ మంచి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ప్రయత్నం చేస్తుంది. దేశంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం ద్వారా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే నూతన విద్యా విధానం ద్వారా కేంద్రీకరణ కోరపరేటివ్ కన్న మతోన్మాద విధానాలు తీసుకువచ్చి భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాలు అయిన లౌకిక ప్రజాస్వామ్య స్వామి ఫెడరల్ స్ఫూర్తిగా లక్ష్యాలను దెబ్బతీస్తే విద్యా విధానం అభివృద్ధి చేసిన కాకుండా తిరోగమన దిశగా తీసుకెళ్తుంది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చర్చించే జిల్లా ప్లీనరీ సమావేశంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయండి.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పృధ్వి , కేశవ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించిన.
### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**
శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు సీరియస్ గా పని చేస్తనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఉండదని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు తెలిపారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు.కర్నూలు రేంజ్ డిఐజి మాట్లాడుతూ.
జిల్లాల విభజన తర్వాత కర్నూలు రేంజ్ లో కర్నూలు జిల్లాలో ప్రశాంతమైన వాతావరణం ఉందన్నారు.
పాత కక్షలు లేకుండా అందరికి కౌన్సిలింగ్ చేయాలన్నారు.ఎక్కడైనా అల్లర్లు జరగకుండా, ఓపెన్ డ్రింకింగ్ వంటివి లేకుండా డ్రోన్ కెమెరాలతో నిఘాతో విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.
పోలీసు అంటనే భద్రత అనే విధంగా పోలీసుస్టేషన్ లు బాగా పని చేయాలన్నారు. పోలీసుస్టేషన్ లలో భాదితులకు న్యాయం జరిగితే పోలీసు ఉన్నతాధికారులను బాధితులు ఆశ్రయించే అవకాశం ఉండదన్నారు.
న్యాయం జరగక పోతేనే పోలీసు ఉన్నతాధికారులను భాదితులు ఆశ్రయిస్తారన్నారు.సాంకేతిక నైపుణ్యం బాగా పెంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.
పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ లలో సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల లలో, పరిధిలలో సిసి కెమెరాలు బాగా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్లో పరిధిలలో నేర నివారణకు ముందస్తు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైన చోట పిడి యాక్టులు, బైండోవర్లు, రౌడిషీటర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు.
డ్రంకెన్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్, యాంటీ ఈవ్ టీజింగ్ తనిఖీలను డ్రోన్ కెమెరాలతో ఇంకా బాగా చేయాలన్నారు.
ప్రాపర్టీ కేసులలో రికవరీలు చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులలో నిందితుల వేలి ముద్రల ను సేకరించి చేధించాలన్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిసి టిఎన్ ఎస్ లో ఫైల్స్ అప్ లోడ్ , ఈ - సమన్స్, ఈ సాక్ష్యా యాప్ ల వంటి టెక్నాలజిని బాగా ఉపయోగించాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.జిల్లాలో గత ఆరు నెలలుగా చోటు చేసుకున్న నేరాల విశ్లేషణ, దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు తీసుకున్న చర్యలపై సమగ్ర సమీక్ష చేపట్టారు.గత 6 నెలల కాలంలో నమోదైన క్రైమ్ గణాంకాల విశ్లేషణ జరిపారు.పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క పనితీరు సంతృప్తికరంగా ఉందని, ఇదే పనితీరు మునుముందు కొనసాగిస్తూ అందరి సమిష్టి కృషితో బాధితులకు న్యాయం చేసే దిశగా ముందడుగు వేయాలన్నారు.ఈగల్ టీం ఆధ్వర్యంలో గంజాయి కి, డ్రగ్స్ కి గుడ్ బై చెబుదాం , డ్రగ్స్ వద్దు బ్రో, మాదకద్రవ్యాల వినియోగాన్ని కట్టడి చేయాలనే కరపత్రాలను కర్నూల్ రేంజ్ డీఐజీ, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజలు అటువంటి సమాచారంను టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందించాలని తెలియజేశారు.
ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు, హేమలత, ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు, సిఐలు, ఎస్సైలు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఏర్పాటు పట్ల అభినందనలు తెలిపిన ఎన్జీవో నాయకులు





**కర్నూలు ప్రతినిధి జులై 24 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీ ఎన్జీవో జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఏ క్యాంపు లో ప్రభుత్వ క్వార్టర్స్ లో ఏర్పాటు చేయబోయే ప్రెస్ క్లబ్ ను పరిశీలించేందుకు సంఘం నాయకులు జవహర్ లాల్, సాంబశివరెడ్డి, తోపాటు పలువురు ఉద్యోగులు, సీనియర్ జర్నలిస్టు విజయకుమార్, ధరణి కిషోర్ , సత్యనారాయణ, ఫోటోగ్రాఫర్ రాము, కరణ్ కోశాధికారి విజయభాస్కర్ ప్రెస్ క్లబ్ సభ్యులు సిటీ కేబుల్ వీడియో గ్రాఫర్ సూరి, విభారి పాత్రికేయులు వచ్చారు . సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులను సంఘం నాయకులు, సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ కర్నూలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం వల్ల సామాన్యులకు వారు ఎదుర్కొనే సమస్యలు ప్రభుత్వానికి విన్నవించుకునేందుకు ఒక వేదిక అవుతుందని ఆయన తెలిపారు. త్వరలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం అవుతుందని తెలిపారు. త్వరలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మరమ్మతులు మరమ్మతులు చేయించాల్సి ఉందని, త్వరలో మీడియా ప్రతినిధులతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అదే విధంగా త్వరలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం కూడా ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని అని తెలిపారు.

## శర వేగంగా పైప్‌లైన్ మరమ్మతు పనులు
### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి జూలై 24 (రిపబ్లిక్ న్యూస్ )**సంతోష్ నగర్ వద్ద జాతీయ రహదారిపై ప్రధాన తాగునీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. గురువారం ఆయన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రజలకు తాగునీటి సరఫరాకు తిరిగి ప్రారంభించేందుకు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఒక పైపునకు మరమ్మత్తులు పూర్తి అయ్యాయని, మరో పైపునకు మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు గిరిరాజ్, మనోహర్ రెడ్డి, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**
దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన ఖడక్‌పుర, వడ్డేగిరి ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు జిలానీ, ముర్తుజ వలి, ట్రైనీ ఏఈ మహేష్, తదితరులు పాల్గొన్నారు

## సిగాచి పరిశ్రమ ఆస్తులు జప్తు చేసి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన కోటి రూపాయల నష్టపరిహారం బాధిత కార్మిక కుటుంబాలకు ఒకే విడుతలో ఇవ్వాలి..

**ఘటన జరిగి 25 రోజులు దాటినా.. కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించి పది లక్షలు ఏ రకంగా ఇస్తారు...**
**సిగాచి పరిశ్రమ యాజమాన్యం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై25రిపబ్లిక్ న్యూస్**
పటన్ చెరువు నియోజకవర్గం పాశమైలారం లో సిగాచి పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి 25 రోజులు దాటినా... నష్టపరిహారం ఒక్కొక్క కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు ప్రకటించి ఇప్పుడు 10 లక్షలు ఇచ్చి మిగతాది దశలవారీగా ఇస్తామనడం దారుణమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్ అన్నారు..
సిగాచి కార్మిక కుటుంబాలకు తక్షణమే పూర్తిస్థాయి నష్టపరియాలు మిర్చి ఆదుకోవాలని పతికా ప్రకటనలో అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘోర ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు మృతి చెంది ఇందులో ఇప్పటికీ ఎనిమిది మంది కార్మికులు ఆచూకీ దొరకని పరిస్థితి అని అన్నారు.. ఆచూకీ దొరకని కార్మిక కుటుంబాలకు 15 లక్షలు ఇచ్చి వారిని స్వస్థలాలకు పంపించేశారు.. డెడ్ బాడీ లు గుర్తించిన 46 మంది. అందులో 15 మంది బాధిత కుటుంబాలకు 10 లక్షలు ఇవ్వడం ప్రశ్నించారు.. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు గాయపడ్డ వారికి 10 లక్షల నష్టపరిహారం ప్రకటించారు. సెబికి యాజమాన్యం వ్రాసిన లేఖలో ఇదే విషయాన్ని తెలియజేసింది.. కానీ బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించడంలో అధికారులు యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.. ఇంత పెద్ద ఘోర ఘటన నిర్లక్ష్యం వహించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు.. పరిశ్రమ యాజమాన్య మాస్తులు జప్తు చేయాలని, ఒకే విడుతలో బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని సిగాచి యాజమాన్యం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..

# అహుడా పనులను వేగవంతం చేయాలి

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ**





**అనంతపురం కలెక్టరేట్, జులై 24 (రిపబ్లిక్ న్యూస్ ):** అహుడా పరిధిలో ఉన్న పెండింగ్ పనులను సత్వరమే వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా చైర్మన్ టి.సి. వరుణ్‌తో కలిసి అహుడా పని తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎం.ఐ.జి లేఅవుట్ల భూముల సేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను పరిశీలించి, అవసరమైన మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా ఇళ్ల నిర్మాణం అనంతరం ప్రజలు నివసించడానికి అనువైన మౌలిక సదుపాయాలు అందించగలిగే భూములను గుర్తించాలని తెలిపారు.ఉమ్మడి జిల్లాలోని పెనుగొండ, ధర్మవరం, మడకశిర, గుత్తి, కూడేరు, కోడూరు, కందుకూరు ప్రాంతాల్లో లేఅవుట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు.ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, ఇంజనీరింగ్ పనులు, ప్రభుత్వ %-% ప్రైవేటు భూసేకరణలపై ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్లాట్ల కేటాయింపులో పారదర్శకంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నగర కేంద్రాలకు దగ్గరగా ఉన్న అభివృద్ధి చేయదగిన నాణ్యమైన భూములపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ, ఇతర ప్రాథమిక సదుపాయాలతో కూడిన ప్లాన్లను సిద్ధం చేసుకోవాలని ఇన్చార్జి కలెక్టర్ సూచించారు.పనులను పూర్తి చేయడంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో అహుడా సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఈఈ దుష్యంత్, జె.పి.ఓ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హెూంగార్డు మృతి





**అనంతపురం క్రైమ్, జులై 24 (రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా పోలీస్ ఏ.ఆర్ విభాగంలో విధినిర్వహణలోపనిచేస్తున్న హెూంగార్డు పెద్దన్న గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. హెూంగార్డ్ పెద్దన్న మృతితోవారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ సంతాపాన్ని వ్యక్తపరిచారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ. 10 వేలు సాయం అందించారు. మృతదేహానికి ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ రాముడు, ఆర్ ఎస్ ఐ జాఫర్ లు నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పొంగళ్ళు సమర్పించిన మహిళలు

**చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు,భక్తుల కోలాహలం ........**



**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్)జూలై 24** మండలంలోని గుంతల పేట గ్రామంలో వెలసి ఉన్న భ్రమరాంబిక శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమావాస్య రోజున శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులు ఉపవాసంతో దీక్షలు చేసి గంపలతో గ్రామం నుండి ఆలయం వద్దకు వెళ్లి అక్కడ స్వయంగా పొంగళ్ళు వండి అమ్మవారికి సమర్పించారు.ఆదిపరాశక్తి, భద్రకాళి,చౌడేశ్వరీ అమ్మవారి ఉదయం అర్చకులు లోకనాథ్ దీక్షితులు అమ్మవారికి ప్రత్యేక పంచామృతాభిషేకంలో నిర్వహించి కుంకుమార్చన విశేషాలంకరణ మహా మంగళహారతి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అమ్మవారికి బలిహారం అంటే ఎంతో ఇష్టం కాబట్టి ఆమె ఎదుట బలిహార దండకం చెప్పడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ వుండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులకు సంవృద్ధిగా పంటలు పండాలని కోరారు.ఆలయ నిర్వహకులు టీటీడీ విశ్రాంతి ఉద్యోగి నారాయణ, అరుణ్ కుమార్,కృష్ణప్ప,శివరాం బాబు,వెంకటరమణ, అప్పయ్య,గంగాధర, వెంకటేష్,హరిప్రసాద్, మహేష్,మునిరామప్ప,వెంకటరమణ, వీరభద్రప్ప, కార్తీక్, ముని వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

**ప్రభుత్వ హాస్టల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**కేజీబీవీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలి**

**జిల్లావ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ల సందర్శన**



**అనంతపురం ఎడ్యుకేషన్ , జులై 24 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల సందర్శన కార్యక్రమంలో భాగంగా నగరంలో ఉన్న బీసీ ఎస్సీ హాస్టల్ ను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లాలో వ్యాప్తంగా ఉన్న హాస్టల్ల పరిస్థితి అధ్వానంగా మారడంతో పాటు ఎప్పుడు కూలతాయో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు చదువుకోవాల్సి వస్తోంది. ప్రమాదబశత్తు విద్యార్థులకు ఏదైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు బాధ్యత వహిస్తారా .. అంటే ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తూ కేవలం వేతనాల కోసం పని చేస్తున్నారే తప్ప, విద్యార్థుల భవిష్యత్తు కోసం కాదని అర్థమవుతుందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులే ఎక్కువగా జిల్లాలో విద్యనభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థుల భావితరాల భవిష్యత్తును ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. వీరి కోసం నిధులను కేటాయించి సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సరిపడా గదులు లేక ఒక్కో గదిలో 20 మంది విద్యార్థులు పైబడి ఉంటున్న పరిస్థితి జిల్లాలో నెలకొందన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి తప్ప విద్యార్థులకు అందించే కాస్మోటిక్ చార్జీలు మాత్రం ఎందుకు పెంచడంలేదన్నారు. ప్రభుత్వం మేము పెంచింది కానీ వారికి ఇస్తున్న మిస్ చార్జీలు పాత పద్ధతుల్లోనే ఇస్తున్నారు కాబట్టి విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ లు మాత్రం నాణ్యమైన ఆహారాన్ని అందించలేమనే పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న మిస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారులు వారంలో ఒకరోజు ప్రభుత్వ హాస్టల్లో సందర్శన చేసి బస చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్లు ప్రతి హాస్టల్లో స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు.అమ్మాయిల హాస్టల్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న టీచర్, వంట మనిషి అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల సందర్శన కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నాయకులు సమీర్ సాయి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**మహిళల రక్షణ, బాల్యవివాహాలు వాటి గురించి తెలుసుకోవాలి**



**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్) జూలై 24**
గ్రామసముద్రం మండలం దిన్నిపల్లి సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో మహిళల రక్షణ,సైబర్ నేరాలపై లాంటి వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ అపరిచితులు పంపే సందేశాలకు సమాధానం ఇవ్వరాదని బ్యాంకు లావాదేవీలకి సంబంధించి ఓటిపి అడిగితే ఇతరులకు పంపరాదు అని తెలిపారు. అపరిచితులు మీతో చెడుగా ప్రవర్తిస్తే రోడ్లపై ఒంటరిగా వెళుతున్నప్పుడు గాని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే, మోసాలకు పాల్పడిన వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.ఆన్‌లైన్ పాఠాలు వినే క్రమంలో విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇంటర్నెట్ వినియోగం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలపై విద్యార్థులు తోటి వారికి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో సీసీ కెమెరాలు పర్యవేక్షణ ప్రాముఖ్యత ఎంతైనా అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై డి. రమేష్ బాబు, హెచ్ఎం, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.?

# దళిత ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజుపై వై సి పి నాయకుల అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**సాకే లక్ష్మీ నరసింహ తీవ్రంగా మండిపాటు**




**అనంతపురం అర్బన్, జులై 24 (రిపబ్లిక్ న్యూస్)**
నిన్నటి రోజున వైసీపీ యువజన నాయకులు సాకే చంద్ర తెలుగుదేశం పార్టీ మడకశిర ఎమ్మెస్ రాజుని , హెూం మంత్రి అనితని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్ లు తీవ్రంగా ఖండించారు. అనంతరం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ నాయకులు కూటమి ఎమ్మెల్యేలపై చేస్తున్న ఆరోపణలు ఆ గౌరవంగా మాట్లాడే మాటలను ప్రజలందరూ కూడా గమనిస్తున్నారన్నారు.మాట్లాడే ముందు ఒక్కసారి ఆలోచించి మాట్లాడాలన్నారు. గత వైసిపి పాలనలో సైకో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం దళితులపైనే టార్గెట్ చేసి దాడులు చేస్తూ హత్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన పాలన వైసీపీ ప్రభుత్వానిదని తెలుసుకోవాలన్నారు. ఈరోజు ఎమ్మెస్ రాజుని దళిత ద్రోహి అంటూ వైసీపీ నాయకులు మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నాడు దళితుల పైన జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ దళితులకు అండగా నిలిచామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయపోరాటాలు చేస్తూ దళితులలో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు.గత వైసిపి సైకో ప్రభుత్వం దాదాపు 50 కేసులకు పైగా ఎమ్మెస్ రాజుపైన ఇప్పటి హెూమ్ మినిస్టర్ అనిత పైన కూడా కేసులు అక్రమంగా బనయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈరోజు వైసీపీ యువజన అధ్యక్షుడు సాకే చంద్ర మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందన్నారు. నగరంలో గత వైసిపి పాలనలో ప్రభుత్వ ఎక్సేంజ్ సంబంధించిన మహిళ ఉద్యోగిపై స్టేషన్ లోనే దాడులు చేసి దౌర్జన్యాలకు దిగినట్టు వ్యక్తి నువ్వు ఈరోజు మాట్లాడుతున్నావన్నారు. ముఖ్యంగా నువ్వు గమనించాలి గత వైసిపి 151 మంది ఎమ్మెల్యేలు లిస్టులో దాదాపుగా 50 మంది ఎమ్మెల్యేలు 500 సంఖ్యతో గెలిచిన వాళ్లే అని గమనించాలి.ఈరోజు దళితుల పక్షాన నిలబడి దళితులకు న్యాయం చేస్తున్న ఏదైనా ప్రభుత్వం ఉందంటే అది కేవలం కూటమి ప్రభుత్వమే అని రాష్ట్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇలాంటి చౌకబారు మాటలు మానుకొని సమస్యలపై పరిష్కారం కోసం ప్రభుత్వానికి సహకరించి పని చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ నాయుడు, పొన్నూరప్ప, జయరాం నాయక్,నాగార్జున, హరి, అశోక్, శివ ,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కులాలు వేరైనా ప్రేమ గెలిచింది





**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ జూలై 24)**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం అరుముతనపల్లి గ్రామం నందు నివాసముంటున్న ఎస్సీ కులముకు సంబంధించిన లేట్ రామచంద్రప్ప (ముత్తు) గారి కుమార్తె శశికళ అను యువతి పాముగానుపల్లి మిట్ట గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు వెంకటరెడ్డి కుమారుడు సోమశేఖర్ రెడ్డి అనే అతను వీరు ఎవరు గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు వారి ప్రేమకు కులం అడ్డు వస్తుండడంతో వారు పెద్దలను ఒప్పించి ఇరువురు అంగీకారంతో రాళ్ళబుదుగురు లో ఉండు ఈశ్వర దేవస్థానం నందు పెళ్లి చేసుకున్నారు ఈ పెళ్లికి సహాయం గా నిలబడిన వారు దేవరాజు దళిత నాయకుడు. బాల చంద్రబాబు దళిత నాయకుడు. కుమార్. శివ. రవి. నరసింహులు. విజయ్ కుమార్. మొదలగున వారు బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడకి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**విద్యార్థులు భవిష్యత్తు దశలో పెట్టుకొని అధికారులు స్పందించాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి డిమాండ్**






**రామసముద్రం(రిపబ్లిక్ న్యూస్) జూలై 24**
రామసముద్రం మండలం లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల దాదాపుగా నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కూడా ప్రభుత్వం దీనిపైన అభివృద్ధికి నోచుకోవడం లేదు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దాదాపుగా ఆరు సంవత్సరాల కాలం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వ అధికారులు గానీ, విద్యాశాఖ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఎవరూ కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే గారు 10 లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయించడం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా అభినందిస్తున్నామని అయితే ఈ పది లక్షల రూపాయలు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రహరీ గోడ ఏర్పాటు చేయడం కోసం సరిపోతుందా దీనికి సంబంధిత అధికారులతో చర్చించి ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకుని కళాశాల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయింపు చేసి కళాశాల అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం రామసముద్రం మండలం నుంచి మదనపల్లి పట్టణం వరకు సౌకర్యం ఉన్న సకాలంలో విద్యార్థులకు అందుబాటులో లేని దుస్థితి ఉందన్నారు. విద్యార్థులు దాదాపుగా గంటల వ్యవధిలో ఇక్కడ వేచి ఉండాల్సిన పరిస్థితి పాఠశాలలకు కళాశాలకు రావాలన్నా సరైన సమయానికి రాలేనటువంటి పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుల సౌకర్యం కల్పించాలని అన్నారు. అలాగే రామసముద్రం మండల వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని డిగ్రీ చేయాలంటే పుంగనూరు పోవాలి లేదా మదనపల్లికి వెళ్లాలి. అందువల్ల విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం లేకుండా ఎంతోమంది విద్యార్థులు వాళ్ళ చదువులు మధ్యలో నిలిపివేయాల్సి వస్తుంది. తమరు వెంటనే స్పందించి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి రామసముద్రం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఎస్ఎఫ్ గా డిమాండ్ చేసుకుందామన్నారు అలా లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను%శ్రీ% కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని చెప్పి విద్యాశాఖ అధికారులకు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇలాహి,సహాయ కార్యదర్శి రావత్,ఏఐఎస్ఎఫ్ నాయకులు రామ్ చరణ్ ,రోషన్,రవితేజ, సురేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామగ్రి అందించిన నాయకులు



కుప్పం న్యూస్ :
కుప్పం పట్టణం షికారి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు మాజీ ఎంపీటీసీ కృష్ణన్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ లు క్రీడా సామగ్రిని వితరణగా అందజేశారు. దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గత కొంతకాలం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు షికారి కాలనీ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల అవసరాలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకొని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇప్పటికే పాఠశాల ఆవరణలో శుభ్రపరచడం వంటి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. అలాగే విద్యార్థులను క్రీడల వైపు మళ్లించే క్రమంలో సుమారు పదివేల రూపాయల విలువ చేసే క్రీడా సామగ్రిని వితరణగా అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సైతం పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. అనంతరం దాతలు కాసేపు వాలీబాల్ ఆడుతూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వేలు, తిరుమగళ్, ఆర్ముగం, ఇమ్రాన్, ఇర్ఫాన్, లోకేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు - సైబర్ క్రైమ్ టీమ్ ఆధ్వర్యంలో







**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 24 ( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిసి సంక్షేమ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ టీమ్, పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులకు సైబర్ నేరాలపై, ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థినిలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతఓ అధికంగా డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సైబర్ స్లేవరీ, ఏపికె ఫైల్ ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు తరచుగా జరుగుతున్నాయని, అదేవిధంగా వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను ఎక్కువ వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వీటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షుణ్ణంగా వివరించారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఆన్ లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో తస్మాత్ జాగ్రత్త వహించాలని తెలిపారు. మహిళల హక్కులు, మహిళ రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పని చేస్తుందని, విద్యార్థినులను పాఠశాలల్లో, కళాశాలలో, బస్టాండ్లలో వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు. అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సైలు కృష్ణ, దినేష్, కానిస్టేబుల్ రాజేందర్, పోలీస్ కళా బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను సన్మానించిన, దేవి,రాజలింగు,




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జులై 24, (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు వందకు 25 శాతం ఉచిత నాణ్యమైన విద్యను అందించాలనిగురువారం ధర్మారం మండల కేంద్రంలోని బుద్ధ ఫంక్షన్ వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందించిన దళిత సంఘాల నాయకులు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుశనపల్లి రవి, మాల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షులు దేవి రాజలింగు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి నందయ్య, సుంచు మల్లేశం, వికలాంగుల హక్కుల దండోరా మండల అధ్యక్షుడు గుమ్మడి రమేష్, మాదిగ హక్కుల దండోరా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గజ్జల రాజేష్,రాజు తదీతరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 24( రిపబ్లిక్ న్యూస్ )**
మహిళలకు సాధికారత కల్పించి, జీవనోపాధి అంశాలలో అన్ని రంగాల్లో వారిని బలోపేతం చేసి, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ సమీపంలో గల ఆనంద్ భవన్ టౌన్ హాల్ లో ప్రభుత్వం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా వడ్డీ మాఫీ కింద 02 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. వడ్డీ లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను ప్రభుత్వం ఆలోచిస్తుందని, కోతి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల వస్తాయని, మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, జిల్లాస్థాయి , మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోసం తండ్రిని చంపిన కొడుకు

# కేసులో నిందితుడు అరెస్ట్

## 24 గంటలలోపే కేసును చేదించిన పోలీసులు - కేసు వివరాలను వెల్లడించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

**మద్యానికి బానిసై, పొలం ఆశతో ఘాతుకం**

**నిందితుని రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**పలువురు కానిస్టేబుల్ లకు రివార్డులు అందించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి**

**తాండూరు జూలై 24 (రిపబ్లిక్ న్యూస్)**
మద్యం మత్తుకు బాని సై ఆస్తికోసం కన్నతండ్రిని హత్య చేసిన కొడుకుని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని గోట్లపల్లి గ్రామంలో ఓ కొడుకు మద్యానికి బానిసైన ఆ కొడుకు ఆస్తి కోసం పక్షవాతంతో పడి ఉన్న కన్న తండ్రి నే సుత్తితో కొట్టి దారుణంగా హత్య చేశాడు. హత్య జరిగిన 24 గంటల లోపలనే తాండూరు పోలీసులు హత్య చేసిన కొడుకును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు....వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలఓ గోట్లపల్లి గ్రామానికి చెందిన తలారి హనుమంతు నర్సమ్మ దంపతులకు 5 మంది కొడుకులు ఉన్నారు. అందులో మూడో కొడుకైన తలారి రవికి గత ఐదు సంవత్సరాల క్రింద తన భార్య చనిపోవడంతో తాగుడుకు బానిసై యాడు. ఈ క్రమంలో తండ్రి పేరు మీద ఉన్న వ్యవసాయ పొలం తన పేరు పై చేయాలని రవి పలుమార్లు మద్యం మత్తులో తల్లిదండ్రులతో గొడవ పడుతూ కొట్టేవాడు. నలుగురు కొడుకులకు ఒక్కొక్క



రవి ని రిమైండ్ కు తరలిస్తున్న పోలీసు

ఎకరా చొప్పున వ్యవసాయం పొలం చేయగా తనకు మాత్రం చేయడం లేదని తండ్రి పై కోపం పెంచుకున్నాడు రవి. తండ్రి మాత్రం కొడుకు రవి మద్యానికి బానిస అయ్యాడని తన మనవడి పేరుపైన చేస్తానని చెప్పుతూ ఉండేవాడు. ఈ క్రమంలోనే గొడవలు జరుగుతూ ఉండేవి.అయితే రవి రెండు రోజుల క్రిందట తల్లి(నర్సమ్మ )ని కొట్టడంతో నర్సమ్మ చేయి కూడా విరిగిపోయింది. నిన్న బుధవారం మధ్యాహ్నం మరోమారు మద్యం మత్తులో రవి తన తండ్రి అయినటువంటి తలారి హనుమంతు తో పొలం విషయంపై గొడవకు దిగాడు. ఇంట్లోనే ఉన్న సుత్తి తో పక్షపాతంతో పడి ఉన్న తండ్రి పై దాడికి దిగాడు. తండ్రి హనుమంతు తల పై బలంగా కొట్టడంతో హనుమంతు అక్కడికక్కడే మృతి చెందాడు.
విషయాన్ని గమనించిన కొడుకు రవి గ్రామంలో ఉన్నటువంటి స్నేహితుడు నరేష్ ఫోన్ తీసుకొని డయల్ 100 కు తన తండ్రిని చంపాను అని సమాచారం ఇచ్చి పరారయ్యాడు. ఈ విషయం పై తాండూరు సిఐ నగేష్ వారి బృందంతో దర్యాప్తు ప్రారంభించగా తలారి హనుమంతు భార్య నర్సమ్మ ఫిర్యాదుతో తలారి రవి



పోలీసులకు రివార్డ్ అందజేస్తున్న డీఎస్పీ



మృతుడు హనుమంతు..



రవి ..నిందితుడు ఫైల్‌ఫోటో

అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టగా నిందితుడు హత్య చేసినట్లుగా ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. దీంతో ఆయనను గురువారం రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా డిఎస్పి పేర్కొన్నారు. 24 గంటల్లోనే కేసును చేదించినందుకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసినటువంటి పలువురు కానిస్టేబుల్ లకు రివర్డ్ లను తాండూరు డీఎస్పీ అందచేశారు.

# దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో డి డి ఎం ఎస్ అర్చకుల సమావేశం

## పాల్గొన్న ధర్మారం మండల అర్చకులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 24 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వెంకట్రావు అధ్యక్షత న డి డి ఎం ఎస్ అర్చకుల సమావేశం జరిగింది ఇట్టి సమావేశంలో జిల్లా ల నలుమూల నుండి వివిధ దేవాలయాల ప్రధాన అర్చకులు పాల్గొన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కమిషనర్ వెంకట్రావు చేతుల మీదుగా ప్రప్రదంగా అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి రిటైర్డ్ అయినటువంటి అర్చకుడు వలివేటి వీరభద్ర శర్మ సూర్యాపేట అన్నపూర్ణ సమేత విశ్వనాథ టెంపుల్ కు అర్చకునికి గ్రాట్యూటీ 8 లక్షల రూపాయల పత్రాన్ని అందించారు అంతే గాక శ్రీమతి పాపమ్మ స్వీపర్ రామలింగేశ్వర స్వామి టెంపుల్ రిటైర్మెంట్ అయినందున 8 లక్షల గ్రాటివిటీ, బాలకృష్ణ అర్చక రామలింగేశ్వర స్వామి టెంపుల్ ఆరోగ్య భీమా కింద 3 లక్షలు మరియు రఘుపతి మెడికల్ కింద 15000 ,సుహాస్ ఆశాయి అర్చక నీలకంఠేశ్వర స్వామి టెంపుల్ నిజామాబాద్ కూతురి వివాహం కొరకు రెండు లక్షల రూపాయలు అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి విడుదల చేస్తూ వారికి సాంక్షన్



పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ వెల్ఫేర్ బోర్డు సభ్యులు కాండూరి కృష్ణమాచారి జక్కాపురం నారాయణస్వామి ధూపదీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీకాంత్ స్వామి అర్చక వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర అధికారి అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు డి సి కృష్ణ ప్రసాద్ వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి అర్చకులు, అర్చక రాష్ట్ర జేఏసీ కన్వీనర్ బద్రి నారాయణ చార్యులు, పరాశరం రవీంద్ర చార్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంలోనే కమిషనర్ వెంకట్రావు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో అర్చక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి,అర్చక ఇన్సూరెన్స్ హెల్త్ కార్డుల గురించి మరియు పెన్షన్ ఏర్పాట్లపై సమీక్ష ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ఏ విధంగా అర్చకులకు, ఉద్యోగులకు, ధూప దీప నైవేద్య అర్చకులకు బెనిఫిట్స్ ఏ



విధంగా వస్తాయో దానికి అనుగుణంగా ఒక ప్రణాళిక రూపొందించి ఇవ్వడం వలన అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి నిధులు కేటాయించడానికి అవకాశం ఉంటుందని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారం రోజులలో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు కు సూచించారు అర్చకుల కోసం కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు శర్మ గారికి శ్రీకాంత్ స్వామి జగ్గయ్యపురం నారాయణస్వామి కి పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు బండవర నర్సింగమూర్తి ధర్మారం మండల అధ్యక్షుడు ఎర్రమ రాజు రామకృష్ణ రాజు రవితేజ చార్యులు వీర బ్రహ్మచారి సత్తయ్య చారీ లు కమిషనర్ వెంకట్రావు శాలువ తో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు

## నగరి పోలీస్ స్టేషన్ పరిధి లోని ఓ, జి కుప్పం గ్రామం లో

# గంజాయి అమ్ముతున్న భార్య భర్తల అరెస్ట్

**"రెండు కేజీ ల గంజాయి స్వాధీనం"....**

**సయ్యద్ మహమ్మద్ అజీజ్, డి,యస్, పి, నగరి.**



**నగరి మండలం 24 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**చిత్తూరు జిల్లా గౌరవ యస్.పి శ్రీ మణికంఠ చందోలు, ఐ.పి.యస్ గారి ఆదేశాల మేరకు, నగరి సబ్-డివిజన్ పరిధి లో గంజాయి అక్రమ రవాణా, అమ్మడం, కొనడం, సేవించడం పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది మరియు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా ఈ రోజు అనగా 24 జులై 2025 వ తేదీ ఉదయం 7 గంటల ప్రాంతాలో నగరి ఇన్స్పెక్టర్ యన్. విక్రమ్ కి రాబడిన సమాచారం మేరకు, మండల డిప్యూటీ తహశీల్దారు శ్రీ మేఘవర్ణం, రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది తో పాటు నగరి మండలం లోని ఓ, జి కుప్పం గ్రామం లోని మారియమ్మ గుడి వద్ద గంజాయి అమ్ముతున్న ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ ని అదుపులోకి తీసుకొని విచారించగా వారిరువురు ఓ.జి కుప్పం గ్రామానికి చెందిన భార్యాభర్తలు గోగుల శామ్సన్ ఏ రాజు మరియు అతని భార్య ఊర్మిళ గా గుర్తించడం జరిగింది, వారి వద్ద నుండి సుమారు 30 వేల రూపాయల విలువ చేసే రెండు కేజీ ల గంజాయి ని స్వాధీనం చేసుకోవడం జరిగినది, పై ఇద్దరు వారికి తెలిసిన వారి వద్ద విశాఖపట్నం మరియు చుట్టు ప్రక్కల ప్రదేశాలలో గంజాయి ని తీసుకొని వచ్చి, ఓ, జి కుప్పం గ్రామం పొలిమెరలో వుంటూ అమ్ముతున్నట్లు గా గుర్తించడం జరిగింది, ఇందులో భర్త గోగుల శామ్సన్ ఏ రాజు పైన నగరి పోలీస్ స్టేషన్ లో రెండు గంజాయి కేసులలో అరెస్ట్ కాబడి ప్రస్తుతం బెయిలు పైన వున్నాడు. ఇందులో ప్రధాన గంజాయి సరఫరాదారుని గుర్తించి వారిని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.వీరిని పట్టుకోవడం లో ప్రతిభ చూపిన ఇన్స్పెక్టర్ విక్రమ్, యస్. ఐ విజయ నాయక్, సిబ్బంది లోకనాధం, గజేంద్ర, సత్య, అశోక్ మరియు భార్గవి లను అభినందించడం జరిగింది.విద్యార్థులు మరియు యువత గంజాయి బారిన పడి జీవితాన్ని పాడుచేసుకోకుండా సామాజిక భాధ్యతగా, గంజాయి రవాణా, కలిగి వుండటం, అమ్మడం, సేవించడం మొదలగు విషయాలను ప్రజలు పోలీస్ వారికి తెలియజేసి గంజాయి నిర్మూలనకు సహకరించ వలసిందిగా కోరడమైనది, మీ యొక్క వివరాలను గోప్యం గా ఉంచడం జరుగుతుంది. అనీ పోలీస్ శాకా వారూ రిపబ్లిక్ మీడియా తో ప్రకటనలో తెలుపుకున్నారు.

# పలమనేర్ రెవెన్యూ డివిజన్ సమీక్ష సమావేశం



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 24 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
గురువారం, జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ , పలమనేర్ రెవెన్యూ డివిజన్‌కు చెందిన తహసీల్దార్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో రెవెన్యూ సంబంధిత సమస్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారి తో పాటు డి.ఆర్.ఓ కె. మోహన్ కుమార్ పలమనేరు ఆర్డిఓ భవాని మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్) జన్మదిన వేడుకలు






**రాయికల్. జూలై 24.( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కటా చేసి, స్వీట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయికుమార్ , కన్నక మహేందర్ , మాజీ ప్రజా ప్రతినిధులు రాజేందర్ గౌడ్, నీరటి శ్రీను, చంద్రశేఖర్, నాయిని శ్రీనివాస్ గౌడ్,నాయకులు శ్రీరాముల సత్యనారాయణ, రమాపతిరావు, లింగం గౌడ్,సంతోష్ రావు, సత్యం గౌడ్ , కంటే గంగారం, అడపట్ల లక్ష్మణ్, కొత్తపల్లి ప్రసాద్, భూక్య లక్ష్మీ , నీలి గంగన్న,రాంచంద్రం,వినోద్, మహేష్, భూపతి హరిష్ ,రవీందర్, భూక్య శంకర్, సురేష్, లక్ష్మణ్, దారవత్ శ్రీను,అజ్జు, గంగాధర్ , రమణ,చిన్న, లక్ష్మీ నారాయణ రజనీకాంత్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**దేవాలయంలో అభిషేకం అన్నదానం**

**మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో..**




**తాండూరు జూలై 24 (రిపబ్లిక్ న్యూస్)** బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారాక రామారావు(కేటీఆర్) జన్మదిన వేడుకలు తాండూరు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం కేటీఆర్ జన్మదిన సందర్భంగా వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని భద్రేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవాలయంలోని దాసోహ మందిరంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రాభివృద్ధికి ఎంతోగానో కృషి చేశారని అన్నారు. హైదరాబాదులో ఐటీ రంగం ఈ స్థాయిలో ఉందంటే అది కేటీఆర్ ఘనత అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ఆయన నాయకత్వంలో విజయడంకా మోగిస్తామన్నారు. అన్ని స్థానాలను కైవసం చేసుకుని గులాబీ సత్తా చాటుతామన్నారు. దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మాజీ ఫ్లోర్ లీడర్ సుమిత్ గౌడ్, నాయకులు ఎర్రం శ్రీధర్, బీఆర్ఎస్వీ నాయకులు దత్తాద్రేయ రావు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-రొట్టె శ్రీధర్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నిక.**



**రాయికల్ జూలై 24:( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో జరిగిన బీసీల ఐక్యత సంఘ సమావేశంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని సమావేశం తీర్మానం చేసింది. పార్టీ పరంగా కాకుండా బీసీ అభ్యర్థులను ఏ పార్టీలో ఉన్నా గెలిపించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రొట్టె శ్రీధర్‌ను బీసీల సంఘ అధ్యక్షునిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల మాజీ సర్పంచులు,మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు,కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైన్ షాప్ కు కన్నం వేసి ..చోరీ

**50వేల నగదు, మద్యం బాటిల్స్, సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ అపహరణ**

**కేసు నమోదు దర్యాప్తు చేపట్టిన యాలాల పోలీసులు**





**యాలాల జూలై 24 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలోని మన యాలాల వైన్ షాప్ గోడ కు కన్నం వేసి దుండగులు చోరీ చేసిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కన్నం నుంచి ప్రవేశించిన దొంగలు విలువైన మద్యం బాటిలను దొంగలించారు. వైన్స్ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం..యాలాల మండల కేంద్రంలో ఉన్న మన యాలాల మన వైన్ షాప్ కు వెనక వైపు డ్రిల్లింగ్ మిషన్ తో గోడకు పెద్దగా రంధ్రం చేసి లోపలికి ప్రవేశించిన దొంగలు విలువైన మద్యం బాటీలను దొంగలించారు. అదే విధంగా గల్ల పెట్టెలో ఉన్న రూ 50 వేల నగదును దొంగలించారు. మరోవైపు ఎక్కడ సిసి రికార్డులో తాము రికార్డు అవుతామని ముందుగానే గ్రహించిన దొంగలు సిసి రికార్డుకు సంబంధించిన డివిఆర్ తో పాటు హార్డ్ డిస్క్ ను కూడా తీసుకుని పరారయ్యారు. ఉదయం వైన్ షాప్ యజమాని వచ్చి షాప్ తెరిచి చూడగా షాప్ నందు చిందరవందరగా ఉండడం, గోడకు ఉన్న రంధ్రం గమనించడంతో ఈ విషయం బయటికి వచ్చింది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. సదరు వైన్ షాప్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాలాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు యాలాల ఎస్. ఐ. విట్టల్ మరియు సిబ్బంది ఎల్లారెడ్డి, ఎక్సైజ్ ఎస్. ఐ. రవి సిబ్బంది వైన్ షాప్ కు వెళ్లి చోరీ జరిగిన తీరును పరిశీలించారు.

# పేకాట శిభిరం పై దాడి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 24 (రిపబ్లిక్ న్యూస్)**

ధర్మారం మండల కేంద్రంలోని ఒ ఇంటిలో రహస్యంగా పేకాట ఆడుతున్నారనె నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ సిబ్బంది తొ కలిసి దాడులు చేసి పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొవడం తో పాటు వారి వద్దనుండి 10, 650 రూపాయలు, 52 పేక ముక్కలు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపు కు కృషి చేయ్యాలి

**ఇబ్రహింపట్నం బిజెపి మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి.**



**ఇబ్రహీంపట్నం జులై 24 (రిపబ్లిక్ న్యూస్)**

బిజెపి అభ్యర్థుల గెలుపు కు కృషిచేయ్యలని భారత జనతా పార్టీ ఇబ్రహింపట్నం మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థుల ఎన్నికకోసం సమావేశం మండల కార్యశాల ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు బాయి లింగ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఇబ్రహీంపట్నం మండల బిజెపి ఇంచార్జి డాక్టర్ వెంకట్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల ప్రభారీ ధోనికెలా నవీన్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ధర్మం వైపు మొగ్గ చూపుతుందని,నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఇస్తున్నారు అని, బిజెపి లో కుటుంబ పాలన లేదని, స్థానిక ఎన్నికలలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పని చేయాలని, దేశంలో ప్రతి పౌరుడు దేశాభివృద్ధికై పాటుపడాలని,దేశంలో ప్రతి పౌరుడి ఎదుగు దలే బిజెపి లక్ష్యమని, అది మనం నమ్మిన సనాతన ధర్మం తోనే సాధ్యమౌతుందని, మరియు త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి కే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, నేటి నుండి బిజెపి ప్రతి కార్యకర్త ఒక ఆయుధం గా మారి స్థానిక ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి గెలుపు కు కృషి చేయ్యలన్నారు, రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ, మరియు జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్,కోటగిరి వెంకటస్వామి, మాలేపు శ్రీనివాస్,మండల నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జ్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువల వెంబడ పిచ్చి మొక్కలు తొలగించిన మున్సిపల్ సిబ్బంది.





**మెట్టుపల్లి జూలై 24 (రిపబ్లిక్ న్యూస్)**

"ఒక మార్పు - అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని 8 వ వార్డులో ప్రజలతో కలిసి పారిశుద్ధ్య పనులను మరియు పలు వార్డులలో వర్షపు నీరు భూమిలో ఇంకా దానికి ఇంకుడు గుంతలు కట్టడాన్ని మున్సిపల్ కమిషనర్ , పరిశీలించారు కమిషనర్ శ్రీ టి మోహన్ మాట్లాడుతూ 8,వ వార్డులో ప్రజలు చెప్పిన సమస్యలను విని అప్పటికప్పుడు చేయించడం జరిగిందని మరియు పలు వార్డులో మురికి కాలువల వెంబడ పిచ్చి మొక్కలు పెరిగిపోయినందున తొలగిస్తున్నామని వర్షం పడి రోడ్డుపై గుంతలు ఏర్పడటం వలన ఆ గుంతలలో డిస్మెంటల్ మట్టిని పోయించడం జరుగుతుందని తెలిపారు వర్షపు నీరు ఇంకా దానికి మున్సిపల్ కార్యాలయంలో, స్టేడియంలో, డిఆర్సిసి సెంటర్లో, కొత్త బస్టాండ్ లో,నర్సరీలో, మండల ఆఫీసులో,పాత బస్టాండ్ స్మశాన వాటికలో, కోర్టులో, కుప్ సింగ్ కుంట పార్కులో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు మురికి కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందని ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు సానిటరీ రెస్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ ఎండి నిజాం అశోక్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్ పెంచాలి

**ఈనెల 27న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి జగిత్యాలకు రాక**

**వృద్ధుల,వికలాంగుల మరియు ఆసరా పెన్షన్ దారుల మహా గర్జన సన్నాహక సదస్సు విజయవంతం చేయండి**




**రాయికల్. జూలై 24.( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ధోబ్బల వేణు గోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ముఖ్య యంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులు చేయూత పెన్షన్ దారులతో వికలాంగుల వృద్ధుల ఒంటరి మహిళల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలైనా పెన్షన్ పెంచకపోవడం దారుణమని అన్నారు. వికలాంగులకు 4016 లు ఉన్న పెన్షన్ 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక పెన్షన్ దారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. . లోటు బడ్జెట్ లో ఆంధ్ర ప్రదేశ్ లో పెన్షన్ పెంచి ఇస్తుంటే మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో పెన్షన్ పెంచకుండా ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుకుంటూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తోందని అన్నారు. మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని మరియు ఆగస్టు 1,న జరుగు సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి రాకను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగరి కిషన్,వికలాంగుల నాయకులు, సామల్ల ప్రసాద్ కండ్ల పెల్లి రాజారాం బాపురపు నర్సయ్య పాలేపు బాలరాజు పడిగేల నరసింహ నల్ల నరేందర్ కండ్లపెల్లి సాయికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ఉద్యమకారుడు కమల్వూర్ మల్లేశం**



**యాలాల జూలై 24 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యమకారుడు కమల్వార్ మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం ఓ ప్రకటనలో మల్లేశం మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాటం చేస్తూ జీవితం నాశనం చేసుకున్నది ఉద్యమకారులని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడంలో విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులను వెంటనే 250 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అన్నిటిలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇచ్చి కేటాయించాలని అన్నారు.

# మల్లపూర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులు పై ఆరా తీసిన మంత్రి**

**అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 24 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులు మధ్యాహ్న భోజన సదుపాయం వంటి తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ధర్మారం మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను ఈ రోజు సందర్శించడం జరిగిందని,విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న వసతులు,మధ్యాహ్న భోజనం,టాయిలెట్లు వంటి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని అయన పెర్కొన్నరు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,బోజన నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,పాఠశాలలో కొంత నీటి సమస్య ఉండటంతో ఒక బోర్ వేల్ కావాలని నా దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురావడం జరిగిందని వెంటనే దాన్ని మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు,వర్ష కాలం కాబట్టి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున 15 రోజులకు ఒకసారి జిల్లా వైద్య బృందంతో కలసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కి సూచించారు,డైనింగ్ హాల్ కూడా కొంత చిన్నగా ఉంది అని చెప్పడం అట్టి సమస్యను కూడా వీలైంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాణ్యం మండలంలోని వీడిన హత్య మిస్టరీ

**పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గడిచిన 24 గంటల్లోనే చేదించడం జరిగింది. ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, సిబ్బంది**





**పాణ్యం, జులై, 24,(రిపబ్లిక్ న్యూస్):** హత్యకు గురైన వ్యక్తి పరుచూరి అశోక్ వద్ద పాణ్యం గ్రామానికి చెందిన ముసుకు సుబ్బయ్య సుమారు 48 లక్షల రూపాయలు తీసుకొని, అందులో సుమారు 26 లక్షల రూపాయలు తిరిగి అశోక్ ఇచ్చిన, ఇంకా సుమారు 22 లక్ష రూపాయలు బాకీ ఉండి, సదరు డబ్బులు విషయం అశోక్ పాణ్యం గ్రామానికి చెందిన ముసుకు సుబ్బయ్య పదే పదే ఇవ్వమని వత్తిడి చేస్తున్నందున ఈనెల 20వ తేదీ ముసుకు సుబ్బయ్య అతని ఫోన్ ద్వారా అశోక్ కు ఫోన్ చేసి, పాణ్యం గ్రామానికి రాత్రి సుమారు 7.30 గంటలకు తన కూల్ డ్రింక్ షాప్ వద్దకు పిలిపించుకొని, అతనితో డబ్బులు విషయం లో గలాట పెట్టుకొని, అశోక్ ను చంపాలనే ఉద్దేశ్యంతో అతని కళ్ళల్లో కారంపొడి చల్లి, పిడిబాకులతో, ఇనప రాడ్డుతో, సుత్తితో అతని తల మీద, కడుపుమీద, దాతీ మీద, గొంతుమీద ఇష్టం వచ్చినట్లు పొడిచి బలమైన రక్త గాయములు కల్గజేయడం వలన అతను అక్కడికక్కడే చనిపోయాడు. గురువారం మద్యాహ్నం 12.00 గంటలకు పిన్నాపురం గ్రామ పొలిమెరలో ఉన్న ఏరాసు ప్రతాప్ రెడ్డి మామిడి తోట వద్ద ముసుకు సుబ్బయ్య, ముసుకు సురేష్, సల్కాపురం రమేష్, ఏనకండ్ల బాలకృష్ణ, మండ్ల మణి కుమార్, అనుపూరు మాబు హుస్సన్ అను ముద్దాయిలు అరెస్టు చేయడం జరిగింది.

# ఆషాఢ అమావాస్య రోజున శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరునికి ప్రత్యేక పూజలు.

**150 లీటర్ల తో స్వామివారికి పాలాభిషేకం.**



**పాణ్యం,ప్రతినిధి,జులై 24, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** పాణ్యం మండలంలోని ఎస్. కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో గురువారం ఆషాఢ అమావాస్యను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల వీరయ్య శర్మ, నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు మరియు 150 లీటర్ల తో పాలాభిషేకం, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల దత్తతను త్వరగా పూర్తి చేయండి

**చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్**





**కర్నూలు, ప్రతినిధి జూలై 24 (రిపబ్లిక్ న్యూస్ )** బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో పేర్కొన్నారు. గురువారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ లతో నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,సానుకూల ప్రజా దృక్పథం, ఆర్టీజీఎస్? లెన్స్‌పై సూచనలు,సిటీ గ్యాస్ పంపిణీ లో సమస్యల పై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ%ొ% పి 4 ఫౌండేషన్ కు సంబంధించి గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు, దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. మార్గదర్శి ఆన్లైన్ లో దత్తత కొరకు ప్రయత్నం చేస్తున్నపుడు మొత్తం గ్రామం దత్తత క్రింద కు వస్తోందని, ఈ అంశాన్ని సరిచేయాలని కలెక్టర్ కోరారు. అలాగే ఒక మార్గదర్శికి కొన్ని కుటుంబాలకు మాత్రం పరిమితం చేయాలని చీఫ్ సెక్రటరీ ని కలెక్టర్ కోరారు. పాజిటివ్ పర్సెప్షన్ లో భాగంగా విద్యుత్ శాఖకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ చీఫ్ సెక్రటరీ వివరించారు.

# ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా పాలన సాగుతుంది

**మంత్రి టిజి భరత్ -శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**





**కర్నూలు, ప్రతినిధి జూలై 24 రిపబ్లిక్ న్యూస్** పెనుగంచిప్రోలు మండలం, తోటచర్ల గ్రామంలో మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ ఇండస్ట్రీస్, కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ , శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.బిఈ సందర్భంగా మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ ప్రజల ఆశయాల మేరకు ఏర్పాటుట్కన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు గడిచిన ఈ కొద్ది కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా పాలన సాగుతోంది. రైతులకు ఉచిత విద్యుత్, పెన్షన్ల పెంపు, మహిళల డ్వాక్రా రుణ మాఫీ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంది. ఈ విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశం" అని అన్నారు.అలాగే,శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సుపరిపాలన సాధ్యమవుతుంది. అందుకే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా వారి అభిప్రాయాలు తెలుసుకొని మరింత ప్రజా అనుకూల పాలనకు అంకితమవుతాం. తోటచర్ల గ్రామ ప్రజలు చూపిన ఆదరణకు కృతజ్ఞతలు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, తోట చర్ల మాజీ సర్పంచ్ వేముల సైదేశ్వర రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు (%ఎ.ఎ%), క్లస్టర్ చుంచు రమేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శక్తి టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ










**నంద్యాల క్రైం, జులై 24, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ పీజీ కళాశాల యందు శక్తి టీం బృందాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులులకు సెల్ఫ్ డిఫెన్స్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శక్తి టీం నోడల్ ఆఫీసర్, నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద.జావళి ఆల్ఫోన్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ ఏదైనా ఆపాయం జరిగినప్పుడు మహిళలు ఈ సమాజంలో తమకు తాము రక్షణ కల్పించుకోవడంతోపాటు విద్యలో మంచి తర్ఫీదులు నేర్చుకొని రేపటి సమాజానికి ఉపయోగపడాలని, మొబైల్ ఒక వ్యసనం లాంటిది దానిని ఎక్కువగా ఉపయోగించడం వలన కలిగి నష్టాల గురించి వివరిస్తూ దానికి ఎంత దూరంగా ఉంటే అంత సురక్షితంగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం, ఏఎస్.ఐ జయలక్ష్మి, సెల్ఫ్ డిఫెన్స్ నందు అవగాహన కల్పించిన మహిళా కానిస్టేబుల్ సబీనా, కానిస్టేబుల్ ఇంతియాజ్ లు పాల్గొన్నారు.

# నేర నియంత్రనే లక్ష్యంగా అంకితభావంతో విధులు నిరహించండి

**అకతాయి యువత ఆగడాలపై డ్రోన్ కేమరాలతో నిఘా ఉంచండి -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని మెరుగైన సేవలు అందించాలని దిశ నిర్దేశం**






**నంద్యాల క్రైం, జులై 24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ లలో శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లతో (పోలీస్ సిబ్బంది) జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించి ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని మీకు అప్పగించిన విధులలో నైపుణ్యాన్ని ఏ విధంగా పెంచుకోవాలో వీడియోలు ఫోటోల రూపంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగలు, ఊరేగింపులు,ధర్నాలు,ఈవ్ టీజింగ్ నియంత్రణ, ట్రాఫిక్, నేర నియంత్రణ,ప్రకృతి విపత్తులలో,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా కొరకు ఇలా సందర్భం ఏదైనా నేర నియంత్రణే లక్ష్యంగా డ్రోన్ కెమెరాలతో నిఘా ఉండాలన్నారు. డ్రోన్ ఫ్లై చేసే ప్రతి ఒక్కరూ కమ్యూనికేషన్ కొరకు మ్యాన్ ప్యాక్ తమ వద్ద ఉంచుకొని అక్కడి పరిస్థితుల గురించి అధికారులకు కమ్యూనికేషన్ చేసేలా విధులు నిర్వహించాలన్నారు. క్రైమ్ సీన్లలో ముద్దాయిలు తప్పించుకునేందుకు వీలు లేకుండా దర్యాప్తు అధికారులకు సహాయపడేలా వీడియోలు ఫోటోలు చిత్రీకరించాలన్నారు. గ్రామ/పట్టణ శివారు ప్రాంతాలలో మరియు క్రైమ్ పోర్న్ ఏరియాలలో యువత బహిరంగ మద్యం, గంజాయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నియంత్రించేందుకు ఎస్.హెచ్.ఓతో కలిసి విధులు నిర్వహించాలి. నేర నియంత్రణ, అక్రమ రవాణాను నివారించేందుకు ప్రతిరోజు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధులలో వివిధ సమయాలలో నిర్వహించే విజిబుల్ పోలీసింగ్ లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. స్కూల్/ కళాశాలలు ప్రారంభ సమయాలలో మరియు సాయంకాల వేళలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ ను అరికట్టేలా గస్తీ నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ సిబ్బంది తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా వృత్తి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని అప్పుడే మీకంటూ ఒక గుర్తింపు ఉంటుందన్నారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని మీరు నిర్వహించే విధులలో నైపుణ్యాన్ని ఏ విధంగా పెంచుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీడియోల రూపంలో జిల్లాలోని డ్రోన్ ఆపరేటర్లకు (పోలీస్ సిబ్బందికి) జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాదిశ నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం వివిధ కేసులలో ముద్దాయిలను కనుగొనేందుకు, విఐపి బందోబస్తులలో, బహిరంగ మద్యపానం నియంత్రించుటలో, పేకాట స్థావరాలను కనుగొని జూదరులను పట్టుకునేలా నైపుణ్యం ప్రదర్శించిన డ్రోన్ ఆపరేటర్లకు (పోలీస్ సిబ్బందికి) గుడ్ సర్వీస్ ఎంట్రీ తో పాటు ప్రశంసా పత్రాలను అందించి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# నందవరం చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు





**బనగానపల్లె జులై 24( రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా బనగానపల్లె (మం) లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నందవరం లోని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ఉదయం 5గం.ల నుండి ప్రాతఃకాల పూజ, మహా మంగళహారతి చండీహోమం, అభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారికి రాజకీయ ప్రముఖులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించచారు ఆలయ అర్చకులు.వివిధ ప్రాంతాల నుండి భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు. అనంతరం అమ్మవారి జన్మదినం సందర్భంగా ఆలయ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పి-4 పథకంపై అధికారులు దృష్టి సారించండి

**అన్ని అంశాలపై పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలి -జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**శ్రీ సత్య సాయి, పుట్టపర్తి, జులై 24 ( రిపబ్లిక్ న్యూస్ ):** విద్యుత్,ఉచిత ఇసుక పంపిణీ,హౌసింగ్ వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పి4,బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శి, గ్రామ సభలు ప్రభుత్వ పథకాలు సేవల ప్రజా స్పందనలు వంటి వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ వీసీ ద్వారా పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ వీడియో కన్ఫెరెన్సు హాలు జేసి అభిషేక్ కుమార్ తో కలసి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ హాజరయ్యారు. వీసి అనంతరం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ .. జిల్లాలో ప్రజలు, ప్రభుత్వం, దాతల భాగస్వామ్యంతో కూడిన పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, %ా%4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీవో విజయ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, మైన్స్ శాఖ ఎడి ఓబుల్ రెడ్డి, డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com